రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## పర్యావరణాన్ని కాపాడుదాం

**శామీర్‌పేట, ఆగస్టు 24, ప్రభాతవార్త:**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన గణపతిని మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డికి మేడ్చల్‌జిల్లాఇన్‌చార్జ్శ్రీకాంత్‌రెడ్డి అందజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం విత్తనగణపతిల, మట్టి గణపతిల ప్రతిమలను పూజలకు వినియోగించాలని పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రజలకు సూచించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో శామీర్‌పేటమండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండలాల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, జి.హరిమోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## మహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు

**కొడంగల్, ఆగస్టు 24ప్రభాతవార్త:**



పట్టణంలోని శ్రీమహాదేవుని ఆలయంలో ఆదివారం అక్కమహాదేవి మహిళా సంఘం అద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .శ్రావణమాసం నెల రోజుల పాటు ప్రతిరోజు కొన్నిఅధ్యాయాలు శివమహాపురాణంతో పాటు లింగాష్టకం, శివాష్టకం, బ్రహ్మరాంబిక అష్టకం, శివ పంచాక్షరీ స్తోత్రం ,కాలభైరవాష్టకం, ద్వాదశజ్యోతిర్లింగ స్మరణ, అష్టాదశ శక్తిపీఠ స్తోత్రం, శివాష్టోత్తర శతనామావళి, లింగస్తుతిలను నెల రోజుల పాటు పఠించారు. ఆదివారం ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తు శివలింగానికి, పార్వతీమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దైపం, దీపం, నైవేద్యం సమర్పిస్తు మంగళహారతులు అందిస్తూ స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరంపాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అక్కమహాదేవి మహిళా సంఘం బలోపేతానికి కృషిచేయాలని సభ్యులు సంఘటితంగా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సభ్యులు కోరారు.

## మండపాలకు అనుమతులు తీసుకోవాలి

### సిఐ శ్రీనివాస్‌రెడ్డి



**పూడూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త** : వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో ప్రతిష్టించే వినాయక మండపాలకు అనుమతులు తప్పకుండ తీసుకోవాలని సిఐ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో వినాయక నిర్వాహకులు, వివిధ రాజకీయ నాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో శాంతిభద్రతలకు అగాదం కలుగకుండా ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. వినాయక మండపం నిర్వాహకులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. విద్యుత్తు సౌకర్యంకోసం సంబంధిత అధికారులతో అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాలలో సిసి కెమెరాలను ఏర్పాటుచేయాలని, రాత్రి సమయంలో10గంటలలోపుమైకులనుబందు చేయాలని వివరించారు. మండపాలలో రాత్రిపూట నిర్వాహకులు ఉండాలని తెలిపారు. మండపాల నిహకుల అధ్యక్ష, కార్యదర్శులపేర్లు, వారి ఫోన్‌నెంబర్లను పొందుపరుచాలన్నారు.

## పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది, కాంగ్రెస్ పార్టీ



చేవెళ్ల కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జ్

**మొయినాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త** : నాడు శ్రీ మతి ఇందిరా గాంధీ, నేడు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పక్షాన నిలబడి, వారిని ఆత్మగౌరవంగా సమాజంలో నెలభెటెందుకు, నిరంతర కృషిచేస్తున్నారన్నారు, ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ప్రణాళికలు తెలంగాణ పేదల ఆకలి తీర్చడానికే రూపొందిస్తారని గుర్తుచేశారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పనుల జాతర 2025 లో భాగంగా చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో పాల్గొన్నారు, మొయినాబాద్ మండలంలోని నక్కలపల్లి గ్రామంలో ఎంపి నిధులతో 5 లక్షల నిధులతో విడుదల వచ్చాయి, ఆదివారం భీమ్‌భరత్ సీసీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి భీమ్‌భరత్ చేతుల మీదుగా పనులను ప్రారంభించారు, అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళకు ఇంటి పైకప్పు స్లాబ్‌లు వేస్తుండగా ఇందిరమ్మ ఇంటి పై స్లాబ్‌కు ముందు కొబ్బరియాలు కొట్టి ఆయన చేతుల మీదుగా ప్రారంభించి పలు అభివృద్ధి కార్యాక్రమాలలో పాల్గొన్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలకు ఇచ్చిన హామీలను నిరవేర్చడంలో ముందువరుసలో ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ప్రతి పేదవాడు, ఆత్మఆభిమానంతో బ్రతకాలని, ఇందిరమ్మ పక్కా ఇళ్ళు, నిర్మాణం, అనారోగ్య కారణంగా ఆసుపత్రికి వెలితే, 10లక్షల రుణమాఫి, రేషన్‌కార్డులను పంపిణి, మహిళలకు ఉచ్చిత బస్సు, ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచ్చిత కరెంట్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించి, ప్రజా అనుకుల ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారని గుర్తుచేశారు, ఈ కార్యాక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య, మాజి కేబుల్ రాజు, బాకారం మాజి సర్పంచ్ వెంకట్ రెడ్డి, కరణ్ కుమార్, ఫిషర్‌మెన్ అద్యక్షులు భిక్షపతి, తోల్కట్ట మాజి సర్పంచ్ సత్యనారాయణ, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు నిరంజన్ గౌడ్, మీనజుద్దీన్, కాజాపాష, సుధాకర్, దేవదాస్, గ్రామ అధ్యక్షులు గౌరి రవి, కృష్ణ, గణేమేల్లేష్, రవి, మధు, సీనియర్ నాయకులు కార్యాకర్తలు తధితరులు పాల్గొన్నారు,

## నేడు ఛలో మేడ్చల్ కలెక్టరేట్ కార్యక్రమం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24, ప్రభాతవార్త:**అర్హులైన పేదలకు ఖాళీగ ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, అదే విధంగా పెన్షన్లు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటితో పాటు అదే విధంగా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తూ డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్‌లు అతిథిలుగా పాల్గొంటున్నట్లు జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం పేర్కొన్నారు. పేదలు, పార్టీ శ్రేణులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గూగుల్‌పేలో నకిలీమెసేజ్ చూపించి మోసం చేసిన వారిపై కేసు నమోదు

**తలకొండపల్లి ఆగస్టు24, ప్రభాత వార్త** :తలకొండపల్లి మండల కేంద్రములో గూగుల్ పే లో నకిలీ మెసేజ్ చేయించి మోసం చేసినవారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ తెలిపారు. ఆయతెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం నాడు తలకొండపల్లి మండల కేంద్రంలో ఓం శ్రీ సాయికిరణ్ షాపు వద్దకు గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వెళ్లి గూగుల్ పే ద్వారా 2000 రూపాయలు అమోంటు పంపిస్తాం మాకు నగదు రూపంలో ఇవ్వండి అని చెప్పి తన ఫోన్ ట్రాన్సాక్షన్‌చూపించడంతో అదినిజమనినమ్మి వాళ్లకు 2000 రూపాయలు నగదుతీసుకున్నారు, దాంతో వాళ్లు అక్కడ నుంచి వెళ్ళిపోయారు. తర్వాత నగదు జమ కాలేదు అని చూసి కటికల రవీందర్ మోసపోయాడు అని నిర్ణయించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఎస్ఐ ఆదేశాల మేరకు వెంటనే క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా దగ్గరలో ఉన్న సిసి కెమెరాలు తనిఖీ చేయగా నిందితులు చుక్కాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ముగ్గురు కలిసి కిరాణా షాపులు టార్గెట్ చేసుకొని గత కొన్ని రోజుల నుంచి గూగుల్ పే లో రిక్వెస్ట్ అమోంట్ పంపి ఫేక్ ట్రాన్సాక్షన్ చూపించి చాలామందిని మోసం చేశారని విచారణలో తేలింది దాంతో చుక్కాపూర్ గ్రామానికి చెందిన దాసరి మహేష్, బేగరి నాని అమంగల్ చెందిన వద్యవత్ పవన్ అనే ముగ్గురు వ్యక్తుల నుంచి నగదు 2000 రూపాయలు మరియు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని ఈ రోజు రిమాండ్ కు తరలించారు. కేసు లో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ కె.శేఖర్, క్రైమ్ కానిస్టేబుల్ బి.జాషువా, కానిస్టేబుల్ శ్రీనివాస్, నిరంజన్ నాయక్, సంజీవరెడ్డిల ను ఎస్సై అబినందించారు.

# శామీర్‌పేట పెద్ద చెరువుకు జలకళ



**శామీర్‌పేట, ఆగస్టు 24, ప్రభాతవార్త :** శామీర్‌పేట పెద్ద చెరువు ఇటీవల కురిసిన వర్షాలతో నీటి మట్టం పెరిగి (జలకళ) అందరిని ఆకటుకుంటుంది. శామీర్‌పేట పెద్ద చెరువు గత రెండేళ్ల నుంచి వరుసగా ప్రతి వర్షకాలంలో భారీ వర్షాలతో నిండి నీరు పుష్కలంగ ఉంటున్న సంగతి తెలిసిందే. అయితే గత జనవరి నుంచి ఈ పెద్ద చెరువులో నీటి మట్టం తగ్గటం, మళ్లీ ఈ వర్షాకాలంలో వర్షాలు ఆలస్యంగ కురిసినప్పటికీ కొన్ని సార్లు భారీ వర్షాలు కురవటంతో ఈ పెద్ద చెరువులో నీటిమట్టం పెరిగి అందరిని, విహారయాత్రీకులను జలకళ ఏర్పడి ఆకట్టుకుంటూ ఉంటుంది. ఈ శామీర్‌పేట పెద్ద చెరువు నీటిమట్టం 33అడుగుల పరిమాణం ఉంటుంది. అయితే చెరువు నిండటానికి 12అడుగుల నీరు రావాల్సి ఉండగా ఇటీవల కురిసిన వర్షాలతో కొత్తగా 4అడుగుల నీరు చేరింది. ఇక ఈ పెద్ద చెరువు నిండటానికి మరో 8అడుగుల నీరు రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈ చెరువులో 25అడుగుల నీరు ఉండటంతో చెరువు ఇప్పటి నుంచే నిండుకుండలా కనిపిస్తూ అందరిని ఉత్సాహపరుస్తుంది. హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్‌రహదారి శామీర్‌పేట పెద్దచెరువు పక్క నుంచే ఉండటంతో వాహనాలలో వెళుతున్న వారిని సైతం చెరువు ఆకట్టుకుంటూ ఉండటం, ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులో నీటి మట్టం పెరగటంతో వాహనాల రాకపోకలు చేస్తున్నవారు చెరువు వద్ద ఆగి వెళ్తుండటంతో చెరువు ప్రాంగణం కిక్కిరిసి పోతుంది. అదే విధంగా శని, ఆదివారం రోజులలోనూ శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట ప్రాంగణం భక్తులతో, విహార యాత్రీకులతో సందడిగా ఉంటుంది. కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని చెరువును చూడటానికి కూడ ఎంతో మంది భక్తులు రావటం జరుగుతుంది. చెరువులో నీటిమట్టం పెరగటంతో చెరువు వాతావరణం అంతా ఆహ్లాదకరంగ మారి అందరిని ఆకట్టుకుంటుంది. ఇక వినాయకుల ఉత్సవాలు నిర్వహించటం, ఆ తరువాత నిమజ్జనంకు ఈ చెరువుకు భారీ ఎత్తున వినాయకుల విగ్రహాలను తీసుకరావటం జరుగుతు ఒడటంతోనిమజ్జనం కోసం జిల్లా అధికార యంత్రాంగం కూడ పలు ఏర్పాట్లు చేస్తుంది. ఏది ఏమైనా శామీర్‌పేట పెద్ద చెరువు ప్రాంగణం మాత్రం భక్తులకు, విహారయాత్రీకులతో సందడిగా కనిపిస్తుంది. మళ్లీ వర్షాలు ప్రస్తుతం వెనక్కి వెళ్లాయి. మళ్లీ వర్షాలు కురిస్తేనే భారీ వర్షాలు పడితేనే, అదే విధంగా మేడ్చల్ వైపున ఉన్న చెరువులు నిండితే త్వరగా ఈ పెద్ద చెరువు నిండే అవకాశం ఉంటుందని చెప్పవచ్చు. ఈ చెరువు నిండాలన్నా ఇక సుమారు 8అడుగుట నీరు రావాల్సి ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# తుక్కుగూడలో భారీగా పెరిగిన ధరలు



- గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై సిఎం రేవంత్ రెడ్డి ఫోకస్
- ఎంతటివారైనా ఏ పార్టీ వారైనా తక్షణమే భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలకు శ్రీకారం
- సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి రెవెన్యూ అధికారులకు ఆదేశాలు
- ప్రతిపక్ష పార్టీల నుంచి రెవెన్యూ అధికారులపై ఒత్తిడి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 24 ప్రబాతవార్త :** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్, హర్షగూడ, సర్దార్ నగర్, రావిరాల, శ్రీనగర్, ఇమామ్‌గూడ గ్రామాలలో ప్రభుత్వ లావాణి, సీలింగ్ భూములపై ప్రత్యేక దృష్టి సారించి రెవెన్యూ శాఖ అధికారులు కార్యచరణ రూపొందించనున్నారు. ఈ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు గ్రామాలలో ఎన్ని ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని విషయంపై సంబంధిత ఆర్ఐలు కార్యచరణ రూపొందించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే కొన్ని రెవెన్యూ గ్రామాల్లో కాలంలో సీలింగ్ భూములు లావాణీ భూములను ప్రభుత్వం గుర్తించి నివేదికను తయారు చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలంలో సీలింగ్ భూములు, లావాణీ భూములు కొంతమంది రాజకీయ నాయకులు రియల్ టర్‌లా చేతుల్లోకి మారడంతో ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి వాటిని స్వాధీనం చేసుకోవడానికి చకచక ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో పనిచేసిన ఆర్డీవోకు, ఎమ్మార్వోకు ఈ భూములకుసంబందించినవివరాలను రూపొందించా లని పదేపదే ఆదేశించినప్పటికి అప్పటి అధికారులు ఈ భూములపై నివేధికలను తయారు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం కొన్ని గ్రామాల్లో రియల్టర్లకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కొంత వెసులుబాటు కల్పించారని ఆరోపణలు, విమర్శలు కూడా వెల్లువెత్తున్నాయి. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో రావిర్యాల, మంఖాల్, సర్దార్ నగర్, శ్రీనగర్, ఇమామ్‌గూడ, హర్షగూడ గ్రామాల్లో భారీ ఎత్తున సీలింగ్, ప్రభుత్వం భూముల క్రయవిక్రయాలు జరగడంతో తరచుగా ఈ భూములు వివాదాలకు కారణమవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ సీలింగ్, లావాణీ భూములు రిజిస్ట్రేషన్లు కూడా జరగడం ఆ భూములకు ధరణి పోర్టల్‌లో పట్టా భూములుగా మార్చారు. దీంతో ఈ భూములకు మార్కెట్లో కోట్లాది రూపాయలు ధర పలకడంతో ఈ భూములు వివాదాలకు దారి తీయడంతో ఒక ప్రక్క పోలీసులు మరోపక్క రెవెన్యూ అధికారులు తరచుగా జోక్యం చేసుకోవడం వంటి సంఘటనలు ఈ మున్సిపాలిటీ పరిధిలో అదికంగా వినిపిస్తున్నాయి.

గతంలో పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఒక పోలీస్ అధికారి అనేక ప్రభుత్వ భూముల్లో తలదూరుస్తూ భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తరచుగా హర్షగూ పక్క గ్రామాలలో భూ సెటిల్మెంట్ల లో ప్రత్యేక్షంగా , పరోక్షంగా పాల్గొన్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనతిపై వచ్చిన ఆరోపణలు పిర్యాదులు దృష్ట్యా ఇటీవల అతన్ని బదిలీ చేస్తూ రాచకొండ కమీషనర్ చర్యలు చేపట్టారు. ఇక ఈ భూముల్లోనే మహేశ్వరంలో పనిచేసిన కొంతమంది రెవెన్యూ అధికారులు భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మున్సిపాలిటీ పరిధిలోని భూములపై విజిలెన్స్ ఎన్ఫోరెన్స్‌మెంట్ అధికారితో సమగ్ర విచారణ జరిపితే అసలు దోషులు బయటపడుతారని పలు గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా తుక్కుగూడ మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ భూ దందాలపై రెవెన్యూ, పోలీసు విభాగాలు లోతుగా అధ్యాయనం చేయాలని లేకపోతే మునుముందు మరిన్ని భూ వివాదాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు.



# రైతుల ఋణమాఫీ చేసేవరకు పోరాటం ఆగదు



సమావేశంలో పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు

### మేడ్చల్ కలెక్టరేట్‌కు రైతుల ట్రాక్టర్లర్యాలీ

**ఘట్‌కేసర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సొసైటీలో ఋణాలు పొందిన రైతులకు వెంటనే ఋణమాఫీ అమలు చేయాలని మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని డిఎస్ఆర్ ఫంక్షన్‌హాలులో ఉమ్మడి ఘట్‌కేసర్ మండల రైతు ఋణమాఫీ సాధన సమితి సమావేశం నిర్వహించారు. సమితి కన్వీనర్ కంట్లం గౌరీశంకర్ (శంకరప్ప) అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు, రైతులు మాట్లాడుతూ రుణమాఫీ అమలు కాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీలో 1,189 మంది రైతులు వ్యవసాయ ఋణాలు తీసుకోగా రూ.2 లక్షల లోపు ఋణమాఫీచేశామని ప్రభుత్వం ప్రకటించిన ప్పటికి ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు. ఆన్‌లైన్ కారణాలు చెబుతూ కొన్ని నెలల పాటు ఋణమాఫీ ప్రక్రియను పెండింగ్‌లో పెట్టారని, ఋణమాఫీ నిధులు జమ అవుతున్నాయని చైర్మన్ చెప్పినా అమలు కాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి ఈరైతుల సమస్యపై పట్టించుకోవడం లేదని పోరాటం మరింత ఉధృతం చేసేందుకు సిద్ధం కావాలని కోరారు. రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి ఈవిషయంపై వివరణ ఇస్తూ 1,189 మంది రైతులకు సంబంధించి ఋణమాఫీ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారని నిధులు విడుదల కాగానే రైతుల ఖాతాలో జమ చేస్తారని తెలిపారు. ఋణమాఫీ త్వరగా అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబులను కలిసి విజ్ఞప్తి చేశామని ఆయన వివరణ ఇచ్చుకున్నారు. అనంతరం వేదికపై రైతులు అందరూ చేరి ఐక్యతను ప్రదర్శించారు. ఋణమాఫీ కోసం చేపట్టవలసిన కార్యాచరణపై చర్చించారు. తమ ఆవేదన, నిరసన ప్రభుత్వానికి తెలియజేయడానికి పోరాటం ముమ్మరం చేయాలని నిర్ణయించారు. సోమవారం రైతులు ట్రాక్టర్లపై బయలుదేరి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వరకు వెళ్లి నిరసన వ్యక్తం చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, గోపు బాల్‌రాజ్, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ చిలుగూరి సాయిలు, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచులు కొమ్మిడి దామోదర్‌రెడ్డి, మాయ నరేశ్, మండల బిజెపి అధ్యక్షులు బసవరాజుగౌడ్, ప్రధానకార్యదర్శులు పోలు భాస్కర్‌గౌడ్, మన్యం, మున్సిపల్ ప్రధానకార్యదర్శి మంగు రాధిక, మాజీ వార్డుసభ్యులు గడిల సంజీవరెడ్డి, బొడిగె శ్రీనివాస్‌గౌడ్, చిలుగూరి ఆనంద్, నాయకులు, రైతులు పుర్రు మల్లేశ్, ప్రతాపరెడ్డి, బెలే కిష్టయ్య, సాల్వేరు పాండు, ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, ఎదుగని శ్రీరాములు, బమంగుశ్రీనివాస్‌రావు, కొత్తకాపు జైపాల్‌రెడ్డి, కట్ట హరినాథ్‌రెడ్డి, కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎర్రోళ్ల మురళీకృష్ణ, గోపాల్‌రెడ్డి, గొరకంటిరవీందం, చందుపట్లలక్ష్మారెడ్డి, కట్ట మధుసూధన రెడ్డి, గాయరు రాజేశ్, జైపాల్‌రెడ్డి ఆయా గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# సిఎం జిల్లాలో ముందుకు సాగని అభివృద్ధి

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణప్రభుత్వంప్రత్యేకసంక్షేమ, అభివృద్ధి కార్యకలాపాల నిధి (ఎస్‌డీఎఫ్) పథకం కింద నిధుల కోసం ఎమ్మెల్యేలు ఎదురు చూస్తున్నారు. నిరుడు రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,190 కోట్లు మంజూరు చేయగా ఈ జిల్లాకు రూ.40 కోట్లు కేటాయించారు. ఈసారి నిధులు లేక నియోజకవర్గాలు నీరసిస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గానికిదండిగా నిధులు వస్తున్నా వికారాబాద్, తాండూరు, పరిగి నియోజకవర్గాలకు తగినంతనిధులు రావడంలేదని అసంతృప్తి వ్యక్తమవు తోంది. యేడాది కాలంగాఎస్‌డీఎఫ్‌కోసం ఎదురు చూస్తున్నారు. పస్తుతం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల సమస్యల పరిష్కార బాధ్యత ఎమ్మెల్యేలపైనే పడుతోంది.

గ్రామాల నుంచి అభివృద్ధి పనుల కోసం ప్రజలునేరుగా ఎమ్మెల్యేలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడు, అప్పుడు అంటూ దాటవేత ధోరణి తప్ప నిధులరాక గగనంగా మారిందని కాంగ్రెస్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. ఫలితంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో వచ్చిన ఎస్‌డీఎఫ్ నిధులలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.10 కోట్ల చొప్పున కేటాయించారు. అందులో రూ.2 కోట్లు విద్యా మౌలిక సదుపాయాల కల్పనకు లేదా స్థానిక సంస్థలకు, మరో కోటి రూపాయలను ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణకు ఖర్చు పెట్టారు. ఆరంభంలో సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వలు శరవేగంగా చేపట్టారు. అయితే, సకాలంలో బిల్లులు రాలేదని తెలిసి కొంతమంది ఇంకా పనులు చేపట్టలేదని సమాచారం. ప్రతి నియోజకవర్గంలో రూ.10 కోట్లలో ఇంకా కొంతభాగం పనులు పూర్తి చేయాల్సి ఉందని తెలుస్తున్నది.కొత్తగా ఎస్‌డీఎఫ్ నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేలు పలుమార్లుసీఎం దృష్టికితెచ్చారని అధికారవర్గాల సమాచారం. ఇదే జిల్లాలో ఉన్న సీఎం ప్రాతినిధ్యం వహించిన కొడంగల్ అసెంబ్లీ నియోజక వర్గంలో వివిధ గ్రాంట్లతో శరవేగంగా అభివృద్ధి సాగుతోంది. కడా నిధులతో పాటు వివిధ శాఖలకు అన్ని గ్రాంట్ల నిధుల మంజూరుకు యుద్ధ ప్రాతిపదికన జీవోలు జారీ అవుతున్నాయి. కొడంగల్ పరిధిలోని దౌల్తాబాద్, కొడంగల్, బొంరాస్‌పేట, దుద్యాల మండలాలు బాగు పడుతున్నాయి. స్పీకర్ ప్రసాద్‌కుమార్ కూడా ఇదే జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అన్ని గ్రాంట్ల నిధులను వికారాబాద్, తాండూరు, పరిగి నియోజక వర్గాలకూ కేటాయించాలని కోరుతున్నారు.

## సిద్దిపేట జిల్లాలో సిటీ పోలీసు యాక్ట్ అమలు

**సిపి డా॥ అనురాధ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 26 నుంచి సెప్టెంబర్ 10 వరకు సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని సీపీ డా॥ అనురాధ ఆదివారం తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు, సమావేశాలు నిర్వహిస్తే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. అలాగే కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఉన్నాయన్నారు. నిబంధనలను ఉల్లంఘించి డిజె వినియోగిస్తే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు.

## ఫొటో, వీడియోగ్రఫీ నూతన కార్యవర్గం

**మెదక్‌టౌన్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మెదక్ మండల ఫోటో, వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ 20252028 నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ ఎన్నిక పదవులకు ఆదివారం పట్టణంలోని న్యూ భారత్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎలక్షన్ లో భాగంగా అధ్యక్ష, ప్రధాన, కోశాధికారి పదవులకు పి. సురేందర్, హరీష్, తొగిట శ్రీకాంత్ ఒక ప్యానల్‌గా, బస్వరాజ్, బోయిని శ్రీకాంత్, శశివర్ధన్ రెడ్డి ఒక ప్యానల్‌గా ఏర్పడి ఎలక్షన్ నిర్వహించారు. ఎలక్షన్‌లో మొత్తం 131 ఓట్లుపోలవగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పి.సురేందర్, హరీష్, తొగిట శ్రీకాంత్ ప్యానల్ ఒక ఓటు తేడాతో గెలుపొందారు.ఎలక్షన్ లో గెలుపొందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారు లను మెదక్ జిల్లా ఫోటో ,వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్, ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్, కోశాధికారి శ్రీధర్ లు ఘనంగా శాలువాతో సత్కరించి,నియామక పత్రం ను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, ఎన్నికల కమిటీ సభ్యులు నవ్య రామ కృష్ణ, బాలాజీ ఫోటో స్టూడియో రామ కృష్ణ, మహేష్ , రంజిత్ కుమార్, మెదక్ మండల ఫోటో గ్రాఫర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్‌కు సత్కారం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** హైదారాబాద్ నుంచి సిద్దిపేట మీదుగా కరీంనగర్‌లో పాదయాత్రకు వెళ్తున్న పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహా రాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారి పొన్నాల దాబాల వద్ద ఘన స్వాగ తం పలికారు. అనంతరం మీనాక్షి నటరాజన్‌ను శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో నాయకులు కలీంమోద్దీన్, యాదగిరి, జీవన్‌రెడ్డి, మెరుగు రాజు, అజమత్, జనార్ధన్‌రెడ్డి, ఎర్ర మహేందర్, అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**రామచంద్రాపురం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మియాపూర్ డివిజన్‌లోని నరేన్ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి మాజీమంత్రి కేటిఆర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణరావు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, భారతి నగర్ డివిజన్ కార్పోరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా శివకుమార్



శివకుమర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న బక్కి వెంకటయ్య

**న్యాల్‌కల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖలీల్‌పూర్ గ్రామానికిచెందిన బి.శివకుమార్‌ను ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తూ ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య ఉత్తర్వులు అందచేశారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలోని వేకాస్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన హ్యూమన్ రైట్స్ ఆండ్ కానిస్టిట్యూషన్ ఆఫ్ ఇండియా నేషనల్ సెమినార్‌కు బక్కి వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై శివ కుమార్‌కు నియామకం పత్రం అందచేసి అభినందించారు. తనపై నమ్మకంగా అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తానని శివకుమార్ అతిథులకు హామి ఇచ్చారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ లా మాజీ డీన్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్‌కుమార్, పదవీ విరమణ పొందిన న్యాయమూర్తి నిమ్మ నారాయణ, శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బబి రాజేష్, జెన్‌టియుహెచ్ ప్రొఫెసర్ బిట్ల ప్రభాకర్, బి క్రాంతికిరణ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ యం వెంకట్ దాస్, సిబిఐటి ప్రొఫెసర్ యం స్వామిదాస్, రిటైర్డ్ ఎఎస్‌పి సంజీవ్‌రావు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు తదితరులు పాల్గొన్నట్లు శివకుమార్ పేర్కొన్నారు.

## మహేష్‌గౌడ్, మీనాక్షి నటరాజన్‌లకుసత్కారం



కాంగ్రెస్ నేతలను సత్కరిస్తున్న సూర్యచంద్రవర్మ

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** హైదారాబాద్ నుంచి సిద్దిపేట మీదుగా కరీంనగర్‌లో పాదయాత్రకు వెళ్తున్న పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజలన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్టీఎ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ. నాయకులు బంక చిరంజీవి తదితరులు రాజీవ్ రహదారి పొన్నాల దాబాల వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, మీనాక్షి నటరాజన్‌లను శాలువాలతో ఘనంగా సత్కారించారు.

## కిటకిటలాడిన ఏడుపాయల...

**వరదలకు ఊడిపోయిన గ్రిల్స్... ఎగిరిపోయిన రేకులు**



ఏడుపాయల్లో భక్తుల సందడి

**పాపన్నపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఏడుపాయల ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. మంజీర నది ప్రవాహం తగ్గినప్పటికీ, ఆలయాన్ని పూర్తి స్థాయిలో శుభ్రం చేయకపోవడంతో రాజగోపురంలోనే అమ్మవారికి పూజలు చేశారు. 10 రోజులుగా సాగిన మంజీర ప్రవాహానికి దుర్గమ్మ ఆలయం చుట్టూఉన్న గ్రిల్లు ఊడిపోయాయి. క్యూలైన్లు, రేకులు ఎగిరి పోయాయి. గర్భగుడిలోని బండలు ఊడిపోయాయి. యాగశాల గ్రిల్లు కొట్టుకుపోయాయి. వాటిని మరమ్మతులు చేస్తున్నారు. త్వరలోనే దుర్గమ్మ దర్శనం ప్రారంభిస్తామని ఆలయ సిబ్బంది తెలిపారు.



ఆలయంలో కొట్టుకు పోయిన గ్రిల్స్



భోజనం కోసం ఎదరుచూస్తున్న విద్యార్థులు



మధ్యాహ్నం 2 గంటలు దాటినా ఖాళీగా పడి వున్న వంట పాత్రలు

# అన్నంలేక హాస్టల్ విద్యార్థులు పస్తులు

* ఆకలితో రోడ్లపై తిరిగిన చిన్నారులు
* పలువురిని కలిచి వేసిన వైనం

**వట్‌పల్లి, ఆగస్టు 24(ప్రభాతవార్త):** అది మారుమూల ప్రాంతంలోగల సాంఘీక సంక్షేమ వసతి గృహం. అక్కడ చదువుతున్న పిల్లలకు సమయానికి అన్నం పెట్టరు. విద్యార్థుల బాగోగులుచూసే వార్డెన్ అందుబాటులో ఉండడు. అతన ఎపుడో ఒకసారి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తాడు. జిల్లా అధికారులు సైతం ఈ హాస్టల్ వైపు కన్నెత్తి చూడరు. ఈ హాస్టల్లో చేర్పించడం విద్యార్థుల తల్లిదండ్రులకు శాపంగా మారింది. సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం దేవునూర్ సాంఘీక సంక్షేమశాఖ వసతి గృహం దుస్థితి. వివరాలలోకి వెళ్తే... ఆదివారం సాయంత్రం వరకు తిండి లేక అలమటిస్తూ రోడ్లపై విద్యార్థులు తిరుగుతున్న వైనం పలువురిని కలిచివేసింది. విద్యార్థులను చూసి విచారించగా ఉదయం అల్పాహారం మాత్రమే పెట్టారని మధ్యాహ్న రెండు గంటలైనా భోజనం వండలేదని తెలిపారు. వంట మనిషి కాలు నొప్పి కావడంతో హాస్టల్‌కు రావడం లేదని కుమారుడిని హాస్టల్‌కు పంపిస్తున్నట్టు తెలిసింది. హాస్టల్ వార్డెన్ ఈనెల 14న హాస్టల్‌కు వచ్చి నేటివరకు అతని జాడ లేదని తెలిపారు. హాస్టల్‌లో గదులు, బాతురూంలు అశుభ్రంగా వుండి అక్కడ వుండ లేని పరిస్థితి దాపురించింది. అధికారుల పర్యవేక్షణలేక హాస్టల్ పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. హాస్టల్ దుస్థితిని చూసి గత సంవత్సరంలో వున్న 70 మంది విద్యార్థులకు గాను నేడు 40 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. హాస్టల్ వార్డెన్ రాజిరెడ్డి, సిబ్బంది పని తీరు పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు అన్నం పెట్టకుండా సాయంత్రం వరకు పస్తులుంచడం పట్ల వార్డెన్, హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. సాయంత్రం వరకు విద్యార్థులకు అన్నం పెట్టకపోవడం పట్ల పట్ల ఎఎస్‌డబ్లుఓను వివరణ కోరగా రేపు హాస్టల్‌ను సందర్శించి విచారణ చేపడ్తామన్నారు.

# రామాయంపేటలో కాంగ్రెస్ ఫ్లెక్సీల రగడ

* ఫ్లెక్సీలపై రాష్ట్ర నాయకుడి ఫొటోవేసి రంగు పూసిన వైనం * కాంగ్రెస్‌లో బయటపడిన వర్గపోరు...

**రామాయంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త :** రామాయంపేటలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గపోరు తాజాగా ఫ్లెక్సీల వివాదంతో రచ్చకెక్కింది. పట్టణంలోని మహంకాళి దేవాలయ ప్రాంగణంలో శనివారం జరిగిన అన్నదానం కార్యక్రమం సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ ఫొటోవేసి, తిరిగి ఫొటోపై రంగు పూయడంతో, ఈ అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరవతారన్న ఉద్దేశంతో, పట్టణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ముఖ్యమంత్రి ఫొటోతో పాటు పలువురు రాష్ట్ర నాయకుల ఫొటోలు అలాగే రామాయంపేకు చెందిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ ఫొటోను ముద్రించారు. అయితే, ఈ ఫ్లెక్సీలోని ఆయన(రామచంద్రగౌడ్) ఫొటోపై ఉద్దేశపూర్వకంగా రంగు పూసి, కనిపించకుండా చేశారు. ఈ చర్య పల్లె రామచంద్రగౌడ్ వర్గీయుల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది."ఒక రాష్ట్ర స్థాయి నాయకుడి ఫొటోను ఇలా అగౌరవపరచడం ఎంతవరకు సమంజసం...? ఇది పార్టీకి మంచిది కాదు" అని రామచంద్రగౌడ్ మద్దతుదారులు అంటున్నారు. ఈ ఘటన పార్టీలో నెలకొన్న గ్రూపు రాజకీయాలను బహిరంగం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదం ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఫ్లెక్సీల నుండి రామచందర్‌గౌడ్ ఫోటో తొలగించడం వెనుక ఎవరున్నారనే విషయంపై పార్టీ కార్యకర్తల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంవల్లే ఇలాంటి విషయాలు చోటుచేసు కుంటున్నాయని, ఇది పార్టీప్రతిష్టను దెబ్బతీస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రూపులమధ్య విభేదాలు ఇలా బహిర్గతమవడం భవిష్యత్తులో పార్టీకి మరింత నష్టం చేకూరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈఘటనపై ఉన్నతస్థాయి నాయకులు ఎలా స్పందిస్తారనేది వేచిచూడాలి.పార్టీలో కొనసాగుతున్న ఈ అంతర్గత పోరును పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో మరిన్ని సమస్యలకు దారితీసే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.



చిన్నారులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సునీతరెడ్డి తదితరులు

## చిన్నారులకు మెరుగైన చికిత్స అందించాలి : ఎమ్మెల్యే

**నర్సాపూర్, ఆగస్టు 24,ప్రభాతవార్త:** అస్వస్థతకుగురై నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న అంగన్‌వాడీ చిన్నారులకు మెరుగైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే సునీతరెడ్డి వైద్యులకు సూచించారు ఆదివారం సునీతరెడ్డి అంగన్‌వాడీ చిన్నారులను పరామర్శించారు. శివంపేట మండలం రత్నాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఉదయం చిన్నారులు భోజనం చేశారు. అయితే చిన్నారులకు వాంతులు విరోచనాలుతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే టీచర్ చిన్నారులను నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతరెడ్డి ఆదివారం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు ఈ సందర్భంగా అస్వస్థకు గురైన చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. కాగా చిన్నారుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. ఎమ్మెల్యే సునీతరెడ్డి వెంట మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్‌గుప్తా, మాజీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్ మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, నాయకులు పంబల బిక్షపతి సత్యంగౌడ్ నయీమ్ ఉన్నారు.

## తుజాల్‌పూర్‌లో ఘనంగా తెప్పోత్సవం

**నర్సాపూర్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు నర్సాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చెరువులు కుంటలు నిండి అలుగులు పారుతు న్నాయి ఈ నేపథ్యంలో ఆదివారం మండల పరిధిలోని తుజాల్ పూర్ గ్రామం లోని దామర చెరువు నిండుకుండలా మారి అలుగు పారడంతో ఈ ఆయకట్టు క్రింద గల పంట పొలాలలో పంటలన్నీ పండుతాయని గ్రామస్తుల్లో ఆనందం వెల్లువెత్తి తెప్పోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చెరువు కట్టపై గల కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చెరువులోకి తేప్ప ను వదిలి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి లక్ష్మీ మ్నారాయణ బత్తుల అంజా గౌడ్ మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ యాదయ్య మాజీ వార్డు సభ్యులు రాయిని రాజు కల్లూరు ఆంజనేయులు తలారి కిషన్ శ్రీరామ్ అశోక్ నాగేష్ శంకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రామస్తులు

# పింఛన్లు పెంచని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

**ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ**

**నర్సాపూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** వృద్ధాప్య వితంతు పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోయిందని పింఛన్లు పెంచలేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దదించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని చాముండేశ్వరి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం సన్నాహక సమావేశానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వృద్ధాప్య వితంతు పింఛన్లు నాలుగు వేలకు పెంచుతామని హామీ అమలు చేయలేదని పేర్కొంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇంతవరకు పింఛన్లు పెంచలేదని దీంతో పింఛన్లు పెంచడానికి పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీని మరిచి అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా ఇచ్చిన పెన్షన్ హామీలు అమలు చేయలేకపోవడని ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ నాయకులు ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. కొత్తగా పది లక్షల మంది పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో 60 లక్షల పేద కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో పెన్షన్లు పెంచడం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పెన్షన్లను పెంచకపోవడం దారుణం మండిపడ్డారు. పెన్షన్ల పెంపు కోసం సెప్టెంబర్ 9న హైదరాబాదులో మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెన్షన్ల పెంపుతో పాటు 25 డిమాండ్ ఉన్నాయని, వాటిని ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

రాష్ట్రంలో 75 నియోజకవర్గాలలో ఇలాంటి సన్నాక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ల పెంపు తదితర డిమాండ్లను అమలు చేయ దానికి రాజీలేని పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణమాదిగ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు అల్లిపురం రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు, మహిళా నాయకు రాలు, బోడ పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖి



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు.

**మెదక్ టౌన్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కారం కోసం ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖాముఖి డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారం కోసం అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరి సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానన్నారు. మెదక్ ప్రజలు తమ కుటుంబ సభ్యులు అని, ప్రతి ఒక్కరి సమస్యను తీరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, బుజ్జ పవన్, ఉప్పల రాజేష్, మండల నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

**పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్‌నాయక్**

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** అమాయక గిరిజనులపై జరుగుతున్న మారణ కాండకు వ్యతిరేకంగా ఆదివాసి హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రోజున వరంగల్ జరగవల్సిన సభకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోగా శాంతి యుతంగా నిరసన తెలపాలనుకున్న ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం సిగ్గు చేటని ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోతు సంతోష్‌నాయక్ మండిపడ్డారు. ప్రజా సంఘాల నాయకుల అరెస్టుపై ఆయన స్పందిస్తూ రాష్ట్రంలో ప్రజా స్వామికంగా పాలన సాగిస్తామని ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన, ఆదివాసులపై జరుగుతున్న మరణకాండకు వ్యతిరేకంగా అనుమతి కోరితే ఇందుకు ఇవ్వలేదో ప్రజలకు సమాదానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఏర్పాటు చేసిన ఈ సభకు కాంగ్రెస్ పిసిసి ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్ హాజరవుతారని చెప్పినా ప్రభుత్వం అనుమతి ఇవ్వక పోవడం గిరిజన, ఆదివాసులపై ఉన్న సవతి తల్లి ప్రేమకు నిదర్శనమన్నారు. రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులను కాంగ్రెస్ కాలరాస్తుందని విమర్శించారు. హక్కుల కోసం ఏర్పాటు చేసిన ఈసభకు బిజెపి మినహా అన్ని పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారని అయినా సభకు అనుమతి ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అరెస్టులను విద్యార్థి, యువజన, మేదావులు, బుద్ధి జీవులు అంతా వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు.

## అంగన్‌వాడీ చిన్నారులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్ ఆగస్టు 24, ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం రత్నపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ చిన్నారులు అపరిశుద్ధమైన నీరు తాగి అస్వస్థతకు గురై నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అంగన్వాడి చిన్నారులను పరామర్శించారు ఈ సందర్భంగా. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గూర్చి వైద్యులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా అంగన్వాడి చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత ఉన్నతాధికారులను కోరారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులకు సూచించారు. ఈ సమయంలో కాంనరగెస్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నాయకులు సురేశ్‌నాయక్, మణిదీప్ నాయకులు కార్యక్తలు తదితరులున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు ఈశ్వరయ్య కన్నుమూత

**అల్లాదుర్గం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సామరమోధులు మజ్జిగ ఈశ్వరయ్య(96) శనివారం రాత్రి కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడిన ఈశ్వరయ్య శనివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మజ్జిగ ఈశ్వరయ్య మృతి చెందినట్లు తెలుసుకున్న నాయకులు ఈశ్వరయ్య నివాసానికి చేరుకుని అతడి భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఈశ్వరయ్యకు కన్నీటి వీడ్కోలు పలికారు. అంతిమ యాత్రలో కాంగ్రెస్ నాయకులు డి సుభాష్‌రావు దేశ్‌పాండే, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడె బబి బలరాం, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాల రాములు, బిఆర్ఎస్ మాజీ ఎంపిపి డి.కాశీనాథ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పి నర్సింలు, కాంగ్రెస్ నాయకులు బాలరాజ్, శ్రీశైలం, ఈశ్వరయ్యకు తుది వీడ్కోలు పలికారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు.. రూ.2720 స్వాధీనం

**జహీరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** గట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ తెలిపారు. ఎస్సై వినయ్‌కుమార్ కథనం ప్రకారం... జహీరాబాద్ పరిధిలోని వ్యవసాయ భూముల వద్ద పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడి చేసి జూదం ఆడుతున్న 4గురిని అదుపులోకి తీసుకుని 52 పేక ముక్కలను, 2720 రూపాయలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

## ట్రక్కు బోల్తా..

**కంగ్టి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ట్రక్కులారీ బోల్తా పడిన ఘటన కంగ్టిలోని పరిసర ప్రాంతంలో ఆదివారం సాయంత్ర జరిగింది. మండలంలోని ఎన్కెమూరి చౌరస్తాలో రామకృష్ణ జిన్నింగ్ కాటన్ మిల్‌లో పత్తి గింజల లోడుతో మహారాష్ట్ర ఖంగావ్‌కు 23 టన్నుల లోడుతో వెళుతున్న ట్రక్కు లారీ(ఎంపీ09 హెచ్‌హెచ్ 2299) కంగ్టి సమీపంలోని రోడ్డు డైవర్షన్ వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టింది. డ్రైవర్, క్లీనర్ క్షేమంగా బయటపడ్డారు. కొత్తగా వేస్తున్న కంకర రోడ్డుపై వెళ్తుండగా లారీ ఒక వైపు ఒరిగి పల్టీ కొట్టినట్టు డ్రైవర్ తెలిపారు.



బోల్తా పడిన ట్రక్కులారి


మాట్లాడుతున్న హరీష్‌రావు

## పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిది

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడే బాధ్యత అందరిపై ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రోత్సవలలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. మట్టితో చేసిన వినాయకుణ్ణి పూజిస్తే భక్తి ముక్తి లభిస్తుందన్నారు. అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి సేవలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, అమర్‌నాథ్ అన్నదాన సేవ సమితి ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు చీకోటి మధుసూదన్, కాచం కాశీనాథ్,నందిని శ్రీనివాస్, కొర్తివాడ లక్ష్మణ్, భాస్కర్, బచ్చు రమేష్, రాజనర్సు, పూజల చిన్న, మాంకాల నవీన్ పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**నంగునూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** యూరియా పంపిణీలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. ఆదివారం పాలమాకుల గ్రామంలో ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. యూరియా కోసం రైతులు తెల్లవారు జాము నుంచే క్యూలో నిలబడినా యూరియా దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయమని చెపుకుంటున్న కాంగ్రెస్ సర్కారు యూరియా మాత్రం అందించడం లేదన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఏనాడు రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడలేదన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే యూరియా కొరత మొదలైందన్నారు. ఇప్పటికైనా సర్కారు మొద్దునిద్ర వీడి రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో నాయకులు వర్దోలు వేణుచక్రవర్తి, వేల్పుల ఐలయ్య, బెదురు తిరుపతి, పరశురాములు గౌడ్, కుమార్, చింటూ, సొహెల్, సాగర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్‌రెడ్డి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు : మంద పవన్


సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** సీపీఐ అగ్రనేత, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి మృతి దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎద్ల గురువారెడ్డి భవన్‌లో ఆదివారం సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు మార్లు నల్గొండ ఎంపిగా గెలుపొంది ప్రజాసేవ చేశారని గుర్తు చేశారు. కార్మిక శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పని చేయడంతోపాటు పలు పార్లమెంటరీ కమిటీలకు చైర్మన్‌గా పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కిష్టపురం లక్ష్మణ్, శివలింగు కృష్ణ, మిట్టపల్లి సుధాకర్, వెల్పుల ప్రసన్నకుమార్, రామగళ్ల నరేష్, కనకరాజు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు సమావేశం


ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల విస్తృత స్థాయి సమావేశం దృశ్యం

**న్యాల్‌కల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్(ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు విస్తృతస్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. విస్తృత స్థాయి సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ ముత్యం కృష్ణ హాజరైనారు. గడప వరకే కులం గడప దాటితే హిందువులం అని ప్రతి ఒక్కరు గుర్తించుకుని పాటించాలన్నారు. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. మొదటి కార్యక్రమం విజయ దశమి, రెండవ కార్యక్రమం జన జాగరణ, మూడవ కార్యక్రమం హిందూ సమ్మేళనాలు ప్రతి గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరు పాల్గొని విజయవంతంగా జరుపుకోవాలని ఆర్ఎస్ఎస్ బాధ్యులకు సూచించారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

**సిర్గాపూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రముఖ్ సర్దార్ జాదవ్ సూచించారు. ఆదివారం మండల పరిధిలోని అంతర్గావ్ గజేంద్ర ఆశ్రమంలో శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాదవ్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. గడప వరకే కులం గడప దాటితే హిందువులం అని ప్రతి ఒక్కరు గుర్తించుకుని పాటించాలన్నారు. శతాబ్ది ఉత్సవాలను ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకోవాలని సూచించారు.సమావేశంలో కంగ్టి, కల్హేర్, సిర్గాపూర్ మండలాల స్వయం సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


గజేంద్ర ఆశ్రమంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సమావేశం దృశ్యం

# బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్వాయి పాపన్నగౌడ్

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**


సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్

**చిన్నకోడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :**
ఉమ్మడిరాష్ట్రంలో ఎంతో గొప్ప పోరాటయోధుల చరిత్ర మరుగున పడిందని.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, చాకలి ఐలమ్మ, కొమురం భీమ్ వంటి తెలంగాణ గొప్ప పోరాట యోధుల చరిత్ర బయటకు తేలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. చిన్నకోడూరు మండలం గోనెపల్లిలో ఆదివారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, స్థానిక నాయకులతో కలిసి గౌడ సంఘం, కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను పుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చి జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించామని గుర్తు చేశారు. లండన్‌లోని కేం బ్రిడ్జ్ యూనివర్శిటీ సర్వాయి పాపన్న చరిత్ర పోరాటపటమను అధ్యయనం చేసి ఒక పుస్తకాన్ని ప్రచురించారని తెలిపారు. లండన్‌లో విక్టోరియా మ్యూజియంలో పాపన్న గౌడ్ రాతి విగ్రహం కట్టారని తెలిపారు. బ్రిటన్ దేశం గుర్తించిది కానీ మన దేశం గుర్తించలేదన్నారు. తెలంగాణ బహుజను ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషిచేయడంతోపాటు మద్యం దుకాణాలో గౌడ్‌లకు 15 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఎన్నో గొలుసు కట్ట చెరువులు నిర్మించారని తెలిపారు. సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా పని చేద్దామన్నారు. మూసి వేసిన కల్లు దుకాణాలను వెంటనే తెరిపించాలన్నారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు వేలేటి రాధాకృష్ణశర్మ, కూర మాణిక్యరెడ్డి, పరకాల మల్లేశంగౌడ్, సదానందంగౌడ్, తాళ్లపల్లి ఎల్లాగౌడ్, పద్మ మల్లేశంగౌడ్, కనకరాజు, మేడికాయల వెంకటేశం, జంగిటి శ్రీనివాస్, శ్రీహరియాదవ్, యాదగౌడ్, నారాయణగౌడ్, రామారావుగౌడ్, సత్యం గౌడ్, అనిల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


యూరియా కోసం క్యూకట్టిన రైతులు

## యూరియా కోసం రైతుల తిప్పలు

**వేకువ జామున 3 గంటల నుంచి క్యూ**

**నంగునూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** యూరియా కోసం రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పెద్దఎత్తున బారులుతీరుతున్నారు. యూరియా లోడ్ వచ్చిందని సమాచారం తెలుసుకొని వేకువ జామున 3 గంటల నుంచి రైతులు క్యూలైన్ కడుతున్నారు. యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం మండల పరిధిలోని పాలమాకులలో యూరియా కోసం రైతులు వేకువ జామున నుంచే బారులు తీరారు. పాలమాకుల రైతువేదికవద్ద వ్యవసాయ అధికారులు టోకెన్ ఇవ్వడంతో రైతుల మధ్య కాసేపు వాగ్వాదం నెలకొంది. ఈ వాగ్వాదంతో రైతుల మధ్య తోపులాట జరగడంతో రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టీల్ గ్రిల్స్ విరిగిపోయాయి. వేకువజాము నుంచి క్యూలో నిలబడినా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. రైతు వేదిక వద్ద టోకెన్ కోసం సొసైటీ వద్ద యూరియా కోసం రెండు చోట్ల క్యూలైన్‌లో నిలబడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యూరియా కోసం పెద్దయెత్తున రైతులు బారులు తీరడంతో రాజగోపాల్‌పేట పోలీసుల ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేశారు. కాగా పాలమాకుల సొసైటీకి 450 యూరియా బస్తాలు రావడంతో రైతుకు ఒక బస్తాను మాత్రమే అందజేశారు.

## ఘనంగా పద్మశాలీల వన భోజనాలు

**కోహెడ, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన పద్మశాలీలు ఆదివారం వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తంగళ్లపల్లి గ్రామ శివారులోని మోయతుమ్మెద నది తీరాన వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయం గుట్టపైన సామూహిక వనభోజనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సామూహిక వన భోజనాలు కేవలం ఆహార విందు మాత్రమే కాదని సాంఘీక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన వేడుక అని పద్మాశాలీలు అన్నారు. ఈ సందర్భంగా గుట్టపై మహిళలు, పిల్లలు ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

**సదాశివపేట, ఆగస్టు 24(ప్రభాతవార్త):** సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన అల్మాన్ సరిహ కు మెరుగైన వైద్యం కోసం రూ. 2 లక్షల విలువగల ఎల్ఓసిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మంజూరు చేయించి ఆదివారం సదాశివపేటలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇప్పటి వరకు వెల్టూర్ గ్రామానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కృషితో 50లక్షల విలువ గల సీఎంఆర్ ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని ఎమ్మెల్యేకు గ్రామ ధాన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, శ్రీహరి, రామప్ప ఉన్నారు.

## సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**బెజ్జంకి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పార్టీకి, దేశానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు ఆధ్వర్యంలో నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డి కర్షకుల, కార్మికుల పీడిత ప్రజల బాగుకోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు పండుగ పర్శ రాములు, బాలమల్లు, పొట్లపెల్లి బాబు, మాల్లారెడ్డి, రాములు, అలీ, నాయకులు మహేష్, రొడ్డ చరణ్, ప్రభాకర్, రమేష్, పోచయ్య పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి దాతల విరాళం

**కంగ్టి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మినీ కాశీగా పేరు గాంచిన శ్రీసిద్దేశ్వర ఆలయంకు శనివారం వ్యవసాయ రైతుకు సంబంధించిన షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ కంపినివారు కంగ్టి శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయానికి చైర్మన్ దారం వెంకన్న చేతుల మీదుగా భక్తులు గోడ గడియారాన్ని సమర్పించారు. వారు మాట్లాడుతు కోరుకున్న వారికి కొంగు బంగారంలా మొక్కులు తీర్చే సిద్దేశ్వర స్వామి చరిత్ర చెప్పుకోదగినదని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో ఆలయం అభివృద్ధి జరుగుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఏఎస్ఎం బందెల్లి, ఫర్టీ లైజర్ దుకాణదారులు దారం రాజేశ్వర్, జాదవ్ రమేష్ లు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం

## టిపిఎస్ఎ నూతన కార్యవర్గం

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 24, ప్రభాతవార్త :** విద్యార్థులను సామాజిక బాధ్యతపై చైతన్యంతేవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ఆవిర్భావం (టిపిఎస్ఎ) సందర్భంగా ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా టిపిఎస్ఎ నూతన అధ్యక్షులుగా భగవాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రజనీకాంత్‌రెడ్డి, కోశాధికారిగా జి.సంపత్, ఉపాధ్యక్షులుగా సంతోష్ కుమార్, లింగం, కోశాధికారిగా జి.సంపత్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా ఎం.రమేష్, ముఖ్య సలహాదారలుగా జి.వెంకటేష్, కిరణ్, ఉదయాకర్, మాళవిక, లావణ్యరెడ్డి, లీగల్ సలహాదారులుగా సి.హెచ్.సంతోష్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావును జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో నూతన కార్యవర్గాన్ని అభినందించి మాట్లాడారు. పిల్లలు డ్రగ్స్ ఆన్‌లైన్ గేమ్స్ వైపు వెళ్లకుండా అవగాహన కల్పించాలన్నారు. టిపిఎస్ఎ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఉంటారని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నేతలకు ఘన స్వాగతం


కాంగ్రెస్ నేతలకు ఘన స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

**బెజ్జంకి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన జనహిత పాదయాత్రకు బయలు దేరిన ఎఐసిసి నాయకులు, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను, రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌లకు మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ వద్ద నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్‌లు పులి కృష్ణ, ఓదెలు, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, బండారి రమేష్, రవీంద్ర చారి, భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, హరికృష్ణ, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## మండలంలో మొదలైన వినాయక చవతి సందడి

**పుల్‌కల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 27న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామాల్లో చవితి సందడి మొదలయింది. వినాయన నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పార్వతీ దేవి తనయుదు గణనాథుడి విగ్రహాలను ప్రతిష్టించుకునేందుకు గ్రామాల్లో యువకులు మండపాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఏకదంతుడి విగ్రహాలను కొనుగోలు చేసేందుకు తయారీదారుల వద్ద ఈ పాటికే బుక్ చేసుకుని ఉన్నారు. ఏకదంతుడి మండపాన్ని విద్యుత్ దీపాలతో పాటు రంగు రంగు పూలతో, కలర్ కలర్ బట్టలతో సుందరంగా అలంకించుకునేందుకు ముస్తాబు చేసుకుంటున్నారు.

**విద్యుత్ కనెక్షన్‌కు పర్మిషన్ తీసుకోవాలి...**

గ్రామాల్లో ఏర్పాటు చేసే బొజ్జగణపయ్య మండపాలనికి అవసరమైన విద్యుత్‌ను వినియోగించుకునేందుకు విద్యుత్ అధికారుల అనుమతి తీసుకోవాలని మండపాల నిర్వాహకులకు చౌటకూరు విద్యుత్ ఏఈ సాయి రాఘవ పేర్కొన్నారు. అనుమతి లేకుండా విద్యుత్‌ను వాడుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల ఏర్పాటుకు పోలీసుల నుంచి విధిగా అనుమతి పొందాల్సి ఉంటుందని పోలీసులు సూచిస్తున్నారు. ప్రజలు ప్రశాంతంగా, భక్తి శ్రద్దలతో వినాయన నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్ఐ ఉమ్మడి పుల్‌కల్ మండల ప్రజలకు సూచించారు.

## రాచన్నస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**జహీరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** శ్రావణ మాసం పూర్తయిన సందర్భంగా కోహీర్ మండలంలోని బడంపేటలో కొలువుండి భక్తులచే నిత్య పూజలు అందుకుంటున్న భద్రకాళి సమేత రాచన్న స్వామి ఆలయంలో ఆదివారం వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో అర్చకులు జగదీశ్వర్‌స్వామి, చెన్న వీరయ్య స్వామి, బిచ్చయ్యస్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి లక్ష బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి భద్రకాళి దేవి, శ్రీరాచన్నస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని ఆయా గ్రామాల భక్తులతో పాటు సంగారెడ్డిజిల్లా, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు పెద్దసంఖ్యలో పూజాలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు స్వామివారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇఒ శివరుద్రప్ప, ఆలయ కమిటీ బాధ్యులు దయానంద్‌పాటిల్, శ్రీపాల్, సరస్వతి, గోపాల్, బసవరాజు, మహేశ్వరస్వామిలు తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా సలహాదారు అనిమిశెట్టి జయప్రకాష్ దంపతులు పాల్గొన్నారు.


రాచన్నస్వామి దేవాలయంలో శ్రావణ మాస సమాప్త పూజల్లో వీరశైవ లింగాయత్ సమాజ్ నాయకులు

ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) వితరణ చేశారు. ఆలయంలో గత 12 సంవత్సరా లుగా ప్రతి శ్రావణమాసంలో ముగింపు కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు జయప్రకాశ్ పేర్కొన్నారు. ఆలయంలో పూజా కార్యక్రమంలో వినియోగించిన బిల్వ పత్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలంలోని పాతాళ గంగలో నిమర్జనం చేస్తామన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**నారాయణఖేడ్, ఆగస్టు 24 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్‌కు చెందిన 30 కుటుంబాలు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారు ఎం.రమేష్ మాజీ వార్డు సభ్యుడు, సంజీవులు మాల సంఘం అధ్యక్షుడు, బాలయ్య ఉపాధ్యక్షుడు, బి.శ్రీనివాస్, శ్రీనివాస్, బి.రాములు, బి.మల్లయ్య బి.కిష్టయ్య, పి,గోపాల్, ఏసయ్య, దుర్గయ్య, సాయి, దేవదాస్, గోపాల్, డానియల్, రాజు, రమేష్, నగేష్, సుశీల, పదమ్మ, పోచమ్మ, జయమ్మ, మల్లమ్మ, లచ్చమ్మా, సంజీవులు, కిష్టయ్య, అనిల్, విజయ్‌రావు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో లింగ రెడ్డి మాజీ ఎంపీటీసీ, రాధా కిషన్ సెట్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తడకపల్లిలో సోలార్ లైట్ ప్రారంభం

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 24,ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని తడకపల్లిలో ఆదివారం మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు చొరవతో కురుమ సంఘం భవనం వద్ద ఏర్పాటు చేసిన సోలార్ లైట్‌ను సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం సంఘం, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేష్‌గౌడ్, తిరుమలేష్‌గౌడ్, అంబటి శ్రీనివాస్, భాను ప్రసాద్, కోటగిరి వెంకటేష్, కురుమ సంఘం సభ్యులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: త్రిష

**టేక్మాల్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొద్మట్‌పల్లి గ్రామానికి చెందిన కంకర(సింగూరి) బీరప్ప భార్య కంకర విట్టమ్మ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న యువ నాయకురాలు, రాజనరసింహ ఫౌండేషన్ చైర్మన్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిష స్పందించారు. విఠమ్మ మృతి చెందడం బాధాకరమన్నారు. వెంటనే స్పందించిన త్రిషమ్మ తక్షణ సహాయంగా రూ.15000, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉప్పు శంకరప్ప రూ. 11,000, గ్రామస్తులు కొంత మంది ఆర్థిక సహాయంగా అంత్యక్రియలకు అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వారికి స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా లక్ష బిల్వార్చన మహోత్సవం

**గుమ్మడిదల ఆగస్టు 24 ప్రభాతవార్త :** బొంతపల్లి శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో ఆదివారం ఘనంగా నిర్వహించిన లక్ష బిల్వర్చన నిమజ్జనం పూజ కార్యక్రమం చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి శశిధర్ గుప్తా, ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో, భక్తుల సమక్షంలో వైభవంగా జరిగింది. ఆలయ వాతావరణం భక్తి రసమయంగా మారి, అనేక మంది భక్తులు స్వామి వారి కృప కోసం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ చైర్మన్ లు సురభి నాగేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత : ఎస్ఐ

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** పరిసరాల శుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎస్ఐ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో కలిసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో ఉన్న పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, సమతుల్యం గురించి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పోలీస్‌స్టేషన్‌తోపాటు పరిసర ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉండేందుకు సిబ్బందితో పాటు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి సుధాకర్‌రెడ్డి : శ్రీనివాస్


సురవరం చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, ఆగస్టు24, ప్రభాతవార్త :** భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి సురవరం సుధాకర్‌రెడ్డి అని సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్, మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సుధాకర్‌రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రాజకీయ వ్యవస్థలో విలువలతో కూడిన రాజకీయలు చేసిన సురవరం విద్యార్థి దిశ నుండే ఉద్యమాల వైపు నడిసి ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, మాచర్ల శ్రీనివాస్, బైరి శ్రీనివాస్, బండి శ్రీనివాస్, పోచయ్య, ఎల్లయ్య, రాములు, కనుకయ్య, రాజయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## వీరభద్ర స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు


వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న న్యాయమూర్తులు

**గుమ్మడిదల ఆగస్టు 24 ప్రభాతవార్త :** బొంతపల్లి వీరన్నగూడెంలో కొలువై ఉన్న వీరభద్ర స్వామి ఆలయాన్ని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తులు సురేపల్లి నందా, జూకంటి అనిల్‌కుమార్, అలాగే సంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తులు భవాని చంద్ర, ధనలక్ష్మి మ్మ, ఆర్డిట, అరవింద రెడ్డి, దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, కార్యనిర్వహణ అధికారి శశిధర్‌గుప్తా, సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి దగ్గరుండి వీరభద్రస్వామి వారి దివ్య దర్శనం అనం తరం భక్తి, ఆధ్యాత్మికత నిండిన వాతావరణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశం, పర్యవేశకులు సోమయ్య, మాజీ ఆలయ చైర్మన్లు, అలా ధర్మకర్త మండలి సభ్యులు, స్థానిక నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న రాజమహేంద్రనాయక్

**కొమురవెల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:** శ్రీమల్లికార్జున స్వామిని జనగామ జిల్లా డిసిపి రాజమహేంద్రనాయక్ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఈవో అన్నపూర్ణ రాజమహేంద్రనాయక్‌కు స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీరాములు, ఎస్ఐ రాజు తదితరులు ఉన్నారు.

## సుధాకర్‌రెడ్డికి ఘన నివాళులు

**జహీరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి మృతి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ అన్నారు. హైదరాబాద్‌లోని సిపిఐ కార్యాలయం ముగ్దంభవన్‌లో సుధాకర్‌రెడ్డి భౌతికకాయాన్ని దర్శించుకుని నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో డివిజన్ కార్యదర్శి నర్సింలు, నాయకులు అఫ్జల్, అజార్, మైనోద్దీన్, ఖాజా, రాములు, పాండు, ఆసిఫ్, ఇస్మాయిల్, యాదుల్, రవి, వెంకట్ తదితరులు ఉన్నారు.


సురవరం సుధాకర్‌రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న జలలుద్దీన్

## ఓటు అమ్ముకోకండి..నమ్ముకోండి



**ఘట్‌కేసర్, ఆగష్టు24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో ఆదివారం ఓటుకు నోటు డాక్యుమెంటరీ ఫిలిం చిత్రీకరణ చేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన దర్శక రచయిత నటుడు కోటేశ్ ఆధ్వర్యంలో కళాకారులతో గ్రామీణ నేపథ్యంతో దృశ్యాలను చిత్రీకరించారు. 'ఓటుకి నోటు' అనే షార్ట్ ఫిలిమ్‌లో ఓటును అమ్ముకోకండా నమ్ముకోండి, మందు బిర్యాలీ కరెన్సీకి మీఓటు అమ్ముకుంటే ఐదేళ్ల పాటు మీరు బలి కావాల్సిందే గ్రామ అభివృద్ధి జరగాలన్నా ఓటును అమ్ముకుంటే గ్రామం అభివృద్ధి చెందదు అనే అంశంపై కొందరు కళాకారులను తీర్చిదిద్ది ఓటుకు నోటు అనే షార్ట్ ఫిలిం చేశారు. కోటేశ్ దర్శకత్వంతో నిర్మించబడుతున్న ఈఫిలిమ్‌కు కెమెరా ఎడిటింగ్ డబ్బింగ్ పొట్ట భానుచందర్ సమకూర్చగా మహదేవ రికార్డింగ్ స్టూడియో ద్వారా చిత్రీకరణ జరిగింది. ఓటు ప్రాధాన్యతను తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఓటును అమ్ముకుంటే ఎదురయ్యే సమస్యలపై ప్రజలను చైతన్యం చేసేందుకు ఈషార్ట్ ఫిలిం రూపొందించినట్లు కోటేశ్ తెలిపారు.

### సన్‌రైజ్ ట్రస్ట్ రూ.20 వేలు ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, ఆగష్టు 24, ప్రభాతవార్త:** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న ఓపేద వ్యక్తికి సన్‌రైజ్ ట్రస్ట్ చారిటబుల్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యాదాద్రిభువనగిరిజిల్లా మోటకొండూరు మండలం వర్టూరు గ్రామానికి చెందిన కొల్తూరి అశోక్‌కు రూ.20 వేలు చెక్కును అందజేశారు. అశోక్ చిన్న మంగలిషాప్ నిర్వహిస్తున్నాడని గుండె సంబంధిత వ్యాధి రాగా ఇటీవల ఆపరేషన్ చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా ట్రస్ట్ సభ్యులు జంపాల రమేశ్‌ను సహాయం కోరగా సన్‌రైజ్ ట్రస్ట్ ద్వారా రూ.20,000లు ఆర్థికసాయం చేశారు. వై.సుందరరావు, ఎం.శ్రీకాంత్, ఎం.శరబంధ, ఎ.వీరారెడ్డి, ఎన్.రామయ్య, వి.లింగస్వామి, డి.ఐలయ్య, ఎం.సాంబశివరావు, జె.రవేశ, కె.రవికుమార్, వి.ఆనంద్‌లు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుల నివాళులు



**ఘట్‌కేసర్, ఆగష్టు 24, ప్రభాతవార్త:** మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి సీపీఐ పార్టీకి, ఎదలకు అందించిన సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా నాయకులు కల్లూరి జయచంద్ర అన్నారు. సీపీఐఘట్‌కేసర్‌మండల సమితిఆధ్వర్యంలో ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్‌లో, అంబేద్కర్ విగ్రహం ఆవరణలో దివంగత ఉద్యమ నేత-సీపీఐ మాజీ జాతీయ ప్రధానకార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ సుధాకర్‌రెడ్డి జోహార్ అంటూ నినాదాలు చేసి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ సుధాకర్‌రెడ్డి మృతి పట్ల రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పేద, బడుగు, పీడిత వర్గాల అభ్యున్నతికి సురవరం ఎంతగానో పాడుపడ్డారని కొనియాడారు. ఎర్రజెండాలతోసుధాకర్‌రెడ్డి ఫ్లెక్సీకింద్ సెల్యూట్ చేస్తూ స్మరించుకున్నారు. ఎం.రామచంద్ర, ఎల్.సరిత, టి.బాలకృష్ణ, ఎస్.రాంకుమార్, ఎ.శివ, ఎం.శరణ్, రామయ్య, టిల్లు పాల్గొన్నారు.

### వ్యవసాయ పరికరాల చోరీ నిందితుడి రిమాండ్

**ఘట్‌కేసర్, ఆగష్టు 24, ప్రభాతవార్త:** వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ పరికరాలను చోరీ చేసిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ సుశాంత్‌నగర్ పక్కన ఉన్న పెద్దమ్మతల్లి ఆలయం సమీపంలో సర్వేనంబర్ 99లో ఉన్న 20 గుంటల భూమిలో ఓరైతులకు చెందిన వ్యవసాయక్షేత్రంలో ఒక గది ఉందని తెలిపారు. ఈనెల 19న రాత్రి మంగళ్ సత్తి గది తాళం పగులగొట్టి గదిలోని వ్యవసాయ పనిముట్లు, ఫీల్డ్ వైర్ కట్టలు, స్విచ్ బోర్డులు, సర్వీస్ వైర్ తదితర సామాగ్రిని అపహరించుకుపోయాడు. చోరీ అయిన వాటి విలువ రూ.12,000లు ఉంటుందని బాధితుడు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఘట్‌కేసర్‌కు చెందిన సత్తి అలియాస్ మంగళ్ సత్తి అనే వ్యక్తి దొంగతనం చేసినట్లు నిర్ధారించారు. ఈమేరకు నిందితుడిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

### మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

**ఘట్‌కేసర్, ఆగష్టు 24, ప్రభాతవార్త:** పారిశుద్య సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ద వహించాలని మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్య సిబ్బంది, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లకు ఈఎస్ఐ ఆసుపత్రి వైద్యులు ఆరోగ్యపరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. టీపీఓ రాజీవ్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, వార్డు అధికారులు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ ఎంపిపి



**.(నందిగామ ఆగస్టు 24 ప్రభాతవార్త) :** ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, పనుల జాతర కార్యక్రమాల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ శంకుస్థాపనలు చేయడం గర్వకారణమని మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్ స్పష్టం ఆదివారం నందిగామ మండలం చేగూరులో సిమెంటు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో పల్లెలను పట్టణాలను తీసిపోని రీతిలో తీర్చిదిద్దడం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రగతిదారులు వేసి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, గ్రామ అధ్యక్షులు గునుగుర్తి రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వెంకటాచారి, ఉపాధ్యక్షుడు మహేష్, నాయకులు ఆవుల మంద శివశంకర్, ఎంపీ రాజుగౌడ్, డీలర్ శ్రీనివాస్, మంగలి శ్రీను, మంగలిగిరి, నర్సింగ్ రావు, ఎర్రోళ్ల ప్రవీణ్, మల్లాపూర్ విజయ్, పబ్బే నరేందర్, కందాడ ప్రవీణ్, గడ్డమీది రమేష్, రేవెల్ల అశోక్, బంటారం శ్రీకాంత్ గౌడ్, నరేష్ ముదిరాజ్, ప్రణవ్, అన్నాస్ ఉన్నారు

# ప్రజల పక్షపాతి సురవరం సుధాకర్ రెడ్డి

## ఎఐటియూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. దత్తునాయక్

**మహేశ్వరం. ఆగస్టు 24 ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ అఖిల భారత ప్రధానకార్యదర్శి, మాజీ నల్గొండ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ఆగస్టు 22 శుక్రవారం రాత్రి 9:30లకు తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో ఎఐటియూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుబి.దత్తునాయక్‌వారిభౌతికయానికినివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాంతం ప్రజల కోసం కార్మికుల కోసం బడుగు బలహీన హక్కుల కోసం ముందుండి పోరాటం చేసిన నడిపించినటువంటి త్యాగధనుడు సుధాకర్ రెడ్డి, వామపక్ష పార్టీలను ఐక్యంచేసివిద్యుత్ ఉద్యమాన్ని నడిపించిన ముఖ్య నాయకుడన్నారు. ప్రజలకోసం హక్కుల కోసం పార్లమెంట్‌లో ప్రజావాణిగా నిలబడ్డారు.

విద్యార్థి దశ నుంచి వామపక్ష ఐడియాలజీలో ప్రయాణం చేసి చివరి వరకు అదే ప్రయాణంలో నడిచారని తెలిపారు. చివరికి వారి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్‌లో దానం చేసి భౌతికాయానికి కూడా వైద్య విద్యార్థులకు దానం ఇచ్చినటువంటి గొప్ప కమ్యూనిస్టు నాయకుడని తెలిపారు. ఇలాంటి త్యాగం కేవలం కమ్యూనిస్టులకే చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల కార్యదర్శి కొమగల రాజు, బ్రహ్మచారి, దేవేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



సురవరం పార్థివ దేహానికి పూలమాలలు వేస్తున్న దత్తునాయక్, తదితరులు

## సురవరం మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు



-సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మూతుల రాజు

**దౌల్తాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మాజీ పార్లమెంట్ సభ్యులు,సీపీఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మరణం పార్టీకి తీరనిలోటు అని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి మూతుల రాజు అన్నారు.దౌల్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారంరోజు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్‌రెడ్డికి పార్టీ ఆద్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా సీపీఐ పార్టీ మండల కార్యదర్శి మూతుల రాజు మాట్లాడుతూ..కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ ఎర్ర సూరిడు జాతీయ అగ్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ సురవరం సుధాకర్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని,సుధాకర్‌రెడ్డి పార్టీకి చేసినటువంటి సేవలు మరువ లేనివని అన్నారు.సుధాకర్‌రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకోసం వారి అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలవడం జరిగిందని,విద్యార్థి దశ నుండి ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్,బికే ఏంయూ జాతీయ నాయకులుగా అంచలంచెలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా,జాతీయ ప్రధాన కార్యదర్శిగా హోదాలు చేపట్టడం జరిగిందని,నల్గొండ నియోజకవర్గము నుండి రెండు సార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక కావడం జరిగిందని,పేద కార్మిక వర్గాల కొరకు ఆయన గళం విప్పి ఎన్నో భూపోరాటాలు చేసి భూములు పంచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండి రఫి,చాకలి కృష్ణ,వంశీ,భీములు,బీఆర్ఎస్ నాయకులు దుద్దని బాలరాజు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

**షాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** పీడిత వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ఎంపీ స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆదివారం సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం ఆయన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. రాజకీయాల్లో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న ఆయన లేని లోటు పూరించలేమని తెలిపారు. మండల మాజీ కార్యదర్శి నక్కలి జంగయ్య, పార్టీ నాయకులు పాలమాకుల ఆనందం,నర్సింలు, వెంకటేష్, ఇతరులు ఉన్నారు.

### అంబులెన్స్‌నుతనిఖీ చేసిన జిల్లా అధికారి

తలకొండపల్లి ఆగస్టు 24,ప్రభాతవార్త:తలకొండపల్లి మండలం కేంద్రంలో ఉన్న 108 అంబులెన్స్ నుశనివారం నాడు జిల్లా అధికారి( ఈఎం టి) రాజబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న పరికరాలు పేషెంట్ కు అందుతున్న వివరాలు తదితర వివరాలు పై ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది చంద్రయ్య పైలట్ శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

### సిపిఎస్ రద్దు చేయాలని తాసిల్దార్‌కు వినతి

**తలకొండపల్లి ఆగస్టు 24, ప్రభాతవార్త:**తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం నాడు ఉపాధ్యాయులకు చెందిన సిపిఎస్ ను రద్దు చేయాలని కోరుతూ టి పి యు ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఇన్చార్జి తహసిల్దార్ సంతోష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టిపిఎస్ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు పాండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఉండే సిబిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ఉపాధ్యాయుల సమస్యలు తీర్చుతారని ఎన్ని ఆశలతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని వారి ఆశలకు నీళ్ల చల్లారని ఇప్పటికైనా ఉపాధ్యాయుల సమస్యలను తీర్చేందుకు పిఎస్ కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అనంతరం ఇన్చార్జి తాసిల్దార్ కు డిమాండ్ తో కూడిన వినోద్ పత్రం అందజేశారు. ఉపాధ్యాయులు పాండు, మణిపాల్ రెడ్డి , శ్రీనివాస్ గణేష్ భార్గవి రమాదేవి తదితరులున్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**దోమ.ఆగష్టు 24 ప్రభాతవార్త.**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల 1986-1987 బ్యాచ్ కుచెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఎస్ జీ గార్డెన్ లో ఘనంగా జరుపుకున్నారు.ముప్పై ఎనమిది ఏళ్ళ తరువాత వారంత కుటుంబ సమేతంగా కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయ బృందాన్ని బాజా భజంత్రీలతో ఎంతో ఆప్యాయంగా సమావేశంకు ఆహ్వానించారు విశ్రాంతి ఉపాధ్యాయులు శేషయ్య, చేనకేశవులు, సదానందం, బురానోద్దీన్,మిగాతా ఉపాద్యాసేవలను పూర్వ విద్యార్థులు కొనియాడారు. మీరు నేర్పిపిన విద్యా మాజీవితాలకు బాగా ఉపయోగ పడిందని వారు స్థిరపడ్డ ఉద్యోగాలు వ్యాపారాలు పలువురు చేస్తున్న పనుల విషయాలనుఅందరు పూర్వ విద్యార్థులు తెలిపారు.చూడ ముచ్చటగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమముమాతీపి గుర్తుల జ్ఞాపాకాలను నేమరు వేసుకున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు.ముప్పై ఎనిమిది ఏళ్ళతరువాత అందరము కలుసుకోవడం ఎంతో అనుబూతినిస్తుందని పేర్కొన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనంక ప్రత్యేక శ్రద్ద చూపినజనార్ధన్, సురేశ్ ,శ్రీశైలం, వెంకటయ్య, శ్రీనివాస్, లక్ష్మినారాయణ,రామక్రిష్ణలకు తోటివిద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**షాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** గత 29 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన విద్యార్థులు ఒకచోట కలిసి, తమ తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 97లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం నాగర్కుంట సమీపంలోని గ్రీన్ ఫామ్ హౌస్ లో కలుసుకున్నారు. తమ చిన్ననాటి తీపి జ్ఞాపకాలు, చేసిన అల్లర్లు, చిలిపి పనులను గుర్తుకు చేసుకొని ఆటపట్టించుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడి బిజీ జీవితం గడుపుతున్న స్నేహితులు ఒకచోట కలవడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. బాధ, సంతోషంలో ఒకరికి ఒకరం తోడుగా ఉందామని హామీలు ఇచ్చుకున్నారు.పూర్వ విద్యార్థులు ఉన్నారు.

### ఘనంగా రామాసిపల్లి మైసమ్మ,బోనాలు

**తలకొండపల్లి ఆగస్టు24,ప్రభాత వార్త** :లకొండపల్లి మండల పరిధి లోని వెల్జల్ గ్రామములోని రామసి మై సమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ బోనాల ఉత్సవాలకు కల్వకుర్తి ఎంఎల్ఏకశిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి మొక్కు కొన్నారు.వెల్జల్ పరిధిలోనిరామాసి పల్లి మైసమ్మ, బోనాల ఉత్సవాల లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు శాల్వాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మైసమ్మ తల్లికి గ్రామస్తులు అందరూ కలిసి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు అదేవిధంగా ప్రతి సంవత్సరం ఎంతో అద్భుతంగా బోనాల కార్యక్రమాన్ని బోనాలు తీయడం చాలా సంతోషం అదేవిధంగా ఆ మైసమ్మ తల్లి వల్ల అందరూ సంతోషంగా ఉండాలి పాడిపంటలతో గ్రామస్తులు గ్రామ ప్రజలు ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా వారుఅన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటయ్య మాజీ జెడ్పి కోషన్ మెంబర్ ముజీబ్ బు రహిమాన్ అయ్యగారు శ్రీనివాసమూర్తి,అంబానీ,రమేశ్యదవ్,మాజీఎంపీటీసీ కుమార్ నాయకులు శరత్ చంద్రఅశోక్ గౌడ్ రాజు మాజీ వార్డ్ మెంబర్లుతితరులు పాల్గొన్నారుబోనాల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తదితరులు.

## ఉచిత వైద్యశిబిరానికి అన్యూహస్పందన



ఉచిత వైద్యశిబిరాన్ని సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగష్టు 24,ప్రభాత వార్త:** నీలిమ ఆస్పత్రి వారు పేద ప్రజలకు తక్కువ ధరకే వైద్యసేవలు అందించడం హర్షణీయమని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీ మల్లీపర్పస్ ఫంక్షన్ హాలులో ఆదివారం నీలిమ ఆస్పత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. నీలిమ ఆస్పత్రి వారు ఇప్పటి వరకు మండలంలో 109 సార్లు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు మందులతో పాటు ఉచితంగా ఆస్పత్రి కార్డులను పొందిన వారికి యాభై శాతం రాయితీతో వైద్యసేవలు అందిస్తుందని అన్నారు. పేదలకు కార్పోరేటు వైద్యాన్ని యాభై శాతం రాయితీలను కార్డు పొందిన వారికి అందిస్తుందని ఇది పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నీలిమ ఆస్పత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 510 మంది హాజరు కాగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మణ్ యాదవ్, బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, నందు నాయక్, సంతోశ్ నాయక్, రాఘవేందర్ రెడ్డి, అంజిచారి, లోకేశ్‌రెడ్డి, కార్తీక్ ముదిరాజ్, వినోద్ రెడ్డి, శివశంకర్, రావుల శ్రీకాంత్, ప్రణీత్, మహేశ్, విఘ్నేశ్, గోపి, నీలిమ ఆస్పత్రి సిబ్బంది ఆశిశ్, నగేశ్, ఎడ్ల భారత్ రెడ్డి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నేడు మట్టి గణనాథుల పంపిణీ

**షాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** షాబాద్ పోస్టాఫీస్ చౌరస్తాలో ఉదయం 10 గంటలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని హోప్ ఫౌండేషన్ ఆఫ్ హైదరాబాద్ ఛైర్మన్ కొండ విజయ్‌కుమార్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపయ్యను పూజించాలని కోరారు.

### బిసిల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (నందిగామ ఆగస్టు 24 ప్రభాతవార్త )ఆర్థిక,సామాజిక,రాజకీయ రంగాలలో వెనకబడిన బీసీ వర్గాల జీవితాల్లో వెలుగును నింపడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శ్రీను) అన్నారు. బీసీసేనజాతీయ అధ్యక్షులు బర్కం కృష్ణ సమక్షంలో రంగాపూర్ గ్రామానికి చెందిన ఆవుల ఆంజనేయులును నియోజకవర్గం బీసీసేన ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన బీసీలను అన్ని మండలాల్లో సంఘటిత పరిచి ఏకతాటి పైకి తీసుక రావడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల బీసీసేన అధ్యక్షులు తోటమహేందర్, అన్నిమండలాలఅధ్యక్షులు,మహిళాఅధ్యక్షులు,బీసీసేన సభ్యులుపాల్గొన్నారు

### మిత్రుని వైద్య ఖర్చులకు డబ్బులు అందజేత

(నందిగామ ఆగస్టు 24 ప్రభాతవార్త)కష్టసుఖాల్లో జీవితంలో ఏర్పడిన సమస్యల్లో కుటుంబీకుల కన్నా స్నేహితులే అండగా ఉంటారని నిరూపించి పలువురికి ఆదర్శంగా నిలిచారు నర్సప్పగూడ చత్రపతి శివాజీ యూత్ సభ్యులు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన బాకారం రవి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై శంషాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిత్రునికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు అందజేశారు.అత్యవసర సమయంలో తోటి మిత్రునికి ఆర్థికసాయం అందజేసి మేమున్నామని ఓదార్చి,ధైర్యం చెప్పిన చత్రపతి శివాజీ యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

### అంబేద్కర్ స్ఫూర్తిగా యువజన సంఘాలు పనిచేయాలి



**షాబాద్, ఆగస్టు24, ప్రభాతవార్త:** అంబేద్కర్ స్ఫూర్తితో యువజన సంఘాలు పనిచేయాలని షాబాద్ మాజీ జెడ్పీటీసీ జడల రాజేందర్ గౌడ్, బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బర్క కృష్ణ లు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కమిటీ లోగో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాబాద్ మాజీ జెడ్పీటీసీ జడల రాజేందర్ గౌడ్, బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బర్క కృష్ణ, మాజీ ఎంపిటిసి గుండాల అశోక్, బిజెపి నాయకులు రాము, కమిటీ పెద్దలు తొంట వెంకటయ్య, కృష్ణ, రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువజన సంఘాలు గ్రామాల అభివృద్ధి కృషి చేయాలని తెలిపారు. యువత అనుసరించే మార్గాలు వచ్చే తరం పిల్లలకు మార్గదర్శకంగా ఉండాలని తెలిపారు. యువత చెడుదారుల్లో పోకుండా, ఆశయాలను సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం జై భీమ్ యువజన సంఘం లో మాజీ అధ్యక్షులుగా పనిచేసిన వారందరిని సన్మానించారు. సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్, కమిటీ సభ్యులుఉపాధ్యక్షుడు నగరం ప్రదీప్, కార్యదర్శి లింగాల ప్రవీణ్, సహాయ కార్యదర్శి కొందూటి ప్రవీణ్, కోశాధికారి చిల్కమర్రి అనిల్,క్రీడా కార్యదర్శి తలారిరత్నం,సభ్యులుతలారిగోపి,తొంటసుధాకర్, గ్రామస్తులు,యువకులు, పాల్గొన్నారు.

# హస్తినలో అక్నాపూర్ కళాకారుల పద్య,నాటక ప్రదర్శన



ఆకట్టుకున్న హావభావాలు అలరించిన పాత్రలు

త్వరలో మలేషియా సింపూర్లలో ప్రదర్శన

**నవాబుపేట, ఆగస్టు24, ప్రభాతవార్త:**సరస్వతి కాటాక్షానికీ కళామతల్లీ కరుణకు ప్రీతిపాత్రులైనా అక్నాపూర్ గ్రామానికిచెందినవిద్యావంతులు,కళాకారులు దేశరాజధాని హస్తినాలో, రాష్ట్రరాజధానిహైద్రాబాద్‌లో తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా ఇటీవల అజరామరం అనే తెలుగు చారిత్రాత్మక పద్యనాటక ప్రదర్శణనిచ్చి అటు డిల్లీ కళాభిమానుల,ఇటు రాష్ట్ర కళాభిమానులచేత ఔరా అనిపించున్న మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామానికి చెందినకళా కారులప్రదర్శణ ఆదర్శప్రాయంగా నిలిచింది. నేటియువతకుస్ఫూర్తిగా తెలుగుభాష ఔనత్యానికిప్రతీకగా వారు వేనోళ్ళ కిర్తింపబడటం మండలానికే గర్వకారణంగా ప్రణమిల్లింది.

గ్రామానికి చెందినవారుపద్యనాటకంలోపూర్తిస్థాయి పాత్రదారులు పోషించడం విశేషం. ఈ నాటకంలో తెలగన రచించిన కావ్యాన్ని అంకితం తీసుకునే అమీన్‌ఉల్‌ముల్క్ ప్రధాన పాత్రను కవి రచయిత పీరంచెర్వు పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న తలారి ఆశీర్వాదం పోషించి తన శ్రావ్యమైన కంఠంతో తెలుగు వెలుగులోలికించే విధంగా తెలుగుపద్యాలనువల్లించిభాషాభిమానుల హృదయాలను గెలిచారు. చక్కటి అభినయంతోపాటు కంచుకంఠంతో అలవోకగాతనదైనా శైలిలోపద్యాలు ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారని సాటి కళాకారులు తెలిపారు. తెలుగు పాండిత్యంపై ఎనలేని మక్కువకలిగిన ఆశీర్వాదం యవ్వనం నుండే తన ప్రతిభను కనబరుస్తూ కళాకారుడైనా తన తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకుని విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే తనలోని కళాకారున్ని ఎప్పటికప్పుడు పదును పెడుతూ రాణిస్తున్నారు. నిజానికి ఆయన గ్రామ యువతకుఆదర్శనీయుడిగా నిలిచారనటంలో అతిశయోక్తి లేదు.ఆయన అడుగుజాడల్లో నడిచినవారే నేడు ఆయనతో పాటుప్రదర్శణ లిస్తున్నారు.ఎక్కడ ఉపాధ్యాయ ుల పదవి విరమణ కార్యక్రమం ఉంటుందో అక్కడ ఆశీర్వాదంప్రవనశవత్రాన్నిరచించివాఖ్యాతగా ఉండాల్సిందే అన్నంతగా ఆయన వెలుగొందడం గ్రామానికే గర్వకారణమని గ్రామస్తులు చెబుతున్నారు. నాటి గోల్కొండ నావాబు ఇబ్రహీంపాదుషాచే సత్కారం పొందినటువంటి ఆసూరిమరిగంటి సింగరాచార్య పాత్రను ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న తలారి సురేష్ పోషించారు. ఆయన సహితం చక్కటి స్వరంతో పద్యాలను ఆలపించి ప్రేక్షకుల మనమన్నలు పొందారని ఆయన నటన కౌశాల్యానికీ భాషాభిమానులు జేజేలు పలికారని కళాకారులు చెప్పారు. ఈపద్యనాటకంలోప్రధానపాత్ర అమీన్‌ఉల ముల్క్ ప్రియురాలుయామినిపాత్రను ప్రయివేట్ పాఠ శాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న హనుమంత్ పోషించి ప్రేక్షకులే గుర్తించని విధంగా అచ్చుగుద్దిన చంధంగా ఆరణాల ఆడపడుచుగా తన నటనను ప్రదర్శించి అలరించిన తీరును ఆశీనులైనా ప్రతి ఒక్కరి ప్రసంశలు అందుకున్నారని కళాకాలరులు చెప్పారు. మహిళలే ఆయన నటన కౌశల్యానికి దాసోహమైముక్కున వేలేసుకుని మంత్ర ముగ్దులైయ్యారని అన్నారు.చిత్రకారుణిగా,తబలిస్టుగా కొ సాగుతున్న



హనుమంతు నటన ఔరా అనిపించేలా ఉందని చెప్పారు. మహిళా పాత్రలో మహిలలే ఆసూయపడే విధంగా ఆదాంత్యం ఆయన నటన అద్భుతమని కొనియాడారు. స్త్రీపాత్ర పోషించి స్త్రీలచేతకీర్తించ బడటంవిశేషమని స్వయంగాడిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ సుందరి అభినందించారని తెలిపారు. రాజభటుల పాత్రల్లో తలారి అనురాధసురేష్ కుమార ులుహరిచరణ్, రుషికేశ్‌లు అద్భుతంగాన టించారని. ఈనాటకాన్ని తెలంగాణ సాహిత్యకళా పీఠం,అనంత సాహిత్య సాంస్కృతిక వేదికల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నాటకం అజరామరమై నిలుస్తుందని ఆదిలీలఫౌండేషన్‌జాతీయ అధ్యక్షుడు ఆదినారాయణరావు కొనియాడారని ఎనలేని సంతోషం కలిగిందని కళాకారులు చెప్పారు. అదేవిధంగా తెలుగు సాహిత్య కళాపీఠం కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈటెల సమ్మన్న ప్రధాన కార్యదర్శి పట్టాల అశోక్‌లు కళాకారులపై ప్రశంసలు కురిపించారని తెలిపారు.